

సెల్ఫీ వినాయకా..

- ఆంధ్రజ్యోతి పిలుపునకు స్పందించిన ప్రజలు
- ఎకో(పర్యావరణ సహిత) విగ్రహాల వద్ద సెల్ఫీలు దిగి పంపిన భక్తులు, నిర్వాహకులు

(చిత్ర మాలిక మధ్య పేజీల్లో..)


కనకాచారి స్ఫూర్తిని కొనసాగిద్దాం

16 • ప్రొఫెసర్ హరగోపాల్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్
సోమవారం 28, ఆగస్టు 2017, పేజీలు 16



వర్షాలకు హన్వాడ మండలంలో పచ్చగా మారిన మొక్కజొన్న పంట

జిల్లాలో రెండు నెలలుగా ముఖం చాటేసిన వాన.. రెండు రోజులుగా కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వానతో ఎండుతున్న పంటలకు జీవం పోసినట్లవుతుందని అంటున్నారు. ఈ ఖరీఫ్‌లో జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 2.47 లక్షల హెక్టార్లకు గాను 2.60 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేశారు. మొక్కజొన్న, పత్తి, జొన్న, కంది, రాగులు తదితర మెట్ట పంటలను వేశారు. జూన్‌లో సాధారణానికి మించి కురిసిన వర్షం ఆ తర్వాత జూలై, ఈ నెల రెండు రోజుల కిందటి వరకు లేకపోవడంతో పంటలు ఎండిపోయాయి. తాజాగా మళ్లీ కురుస్తున్న వానలతో పైర్లు ఊపిరి పీల్చుకుంటున్నాయని రైతులు చెబుతున్నారు. కానీ ఇంకో బలమైన వర్షం కురిస్తేనే పంటలు చేతికొస్తాయని అంటున్నారు. 2

- మహబూబ్‌నగర్,ఆంధ్రజ్యోతి ప్రతినిధి

చిరు జల్లులు చిగురిస్తున్న ఆశలు

- అల్పపీడనంతో జిల్లాలో వర్షం
- వాడుతున్న పంటలకు ఊరట



ఇంకో వాన కురిస్తే మేలు

రెండు రోజుల నుంచి కురుస్తున్న వానలకు వాడుపట్టిన మొక్కజొన్నకు కాస్త జీవం వచ్చింది. కంది పైర్లకు మాత్రం ఈ వాన బాగా మేలు చేస్తుంది. ఇంకో వాన కురిస్తేనే పైర్లు బతుకుతాయి. తొలకరిలో బాగా వానలు పడ్డాక, రెండు నెలల నుంచి సరైన వానల్లేవు. వేసిన పైర్లు ఎండిపోతున్నాయి. ఇప్పుడే నాలుగు చినుకులు పడుతున్నాయి. ఇంకో రెండు రోజులు ఇట్లనే అడప దడపనైనా వాన కురిస్తే పంటలకు మేలు జరుగుతుంది.

- కిష్టయ్య, రైతు, హన్వాడ

జీవం పోసుకుంటున్న కంది పైరు



నదీ జలాల హక్కుల కోసం
నేడు ధర్నాలు

- 14 నియోజకవర్గ కేంద్రాల్లో పూర్తయిన ఏర్పాట్లు
- విజయవంతానికి ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల కార్యాచరణ
- ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే యోచన

జూరాల ప్రాజెక్టు

2

కృష్ణా జలాల పునఃపంపిణీ
చేపట్టాలి

- 'ఆంధ్రజ్యోతి'తో సామాజికవేత్త, ప్రొఫెసర్ హరగోపాల్

2



కృష్ణా జలాల కేటాయింపుల్లో పాలమూరుకు శతాబ్దకాలంగా అన్యాయం జరిగిందని, స్వరాష్ట్రం సిద్ధించిన ఈసందర్భంలో జలాల పునఃపంపిణీ చేపట్టి న్యాయం చేయాలని ప్రముఖ సామాజికవేత్త, ప్రొఫెసర్ హరగోపాల్ అంటున్నారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించే ధర్నాల్లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు..

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

చిరు జల్లులు.. చిగురిస్తున్న ఆశలు

అల్పపీడనంతో జిల్లాలో రెండు రోజులుగా వర్షం

వాడుతున్న పంటలకు ఊరట

మహబూబ్‌నగర్,ఆంధ్రజ్యోతి ప్రతినిధి: వర్షాధార పంటలే అధికంగా సాగయ్యే మహబూబ్‌నగర్ జిల్లాలో ఈయేడాది తొలకరిలో ఆశాజనకంగా వానలు కురిశాయి. నైరుతి రుతుపవనాల ప్రభావంతో జూన్ మొదటి వారం నుంచే జిల్లాలో వర్షాలు కురిశాయి. జూన్ సాధారణ వర్షపాతం 76 మిల్లీ మీటర్లకుగాను దాదాపు 85 శాతం అదనంగా 140.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ నెలలో సగటున ప్రతి మూడు రోజులకు ఒకసారి వాన కురవడంతో రైతులు ఆనందంగా సాగు మొదలుపెట్టారు. ప్రధానంగా వర్షాధారంగా సాగు చేసే మెట్ట పంటలు జూన్ లోనే అత్యధికంగా సాగయ్యాయి. పత్తి, మొక్కజొన్న, కంది, జొన్న, రాగులు తదితర పంటలు వేశారు. జూన్ తర్వాత ఒక్కసారిగా వానలు ముఖం చాటేశాయి. పైర్ల ఎదుగుదలకు కీలకమైన జూలై మాసం, ఆగస్టు మొదటి పక్షం రోజుల్లో సరిపోను వానాల్లేక పైర్లు వాడిపోయేదశకు చేరుకున్నాయి. జూలైలో 148.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉంటే, కేవలం 93.8 మిల్లీ మీటర్లు, ఆగస్టులో ఇప్పటి వరకు 123.9 మిల్లీ మీటర్లకుగాను 77.3 మిల్లీ మీటర్ల మాత్రమే వర్షం కురిసింది. పేరుకు అడపాదడపా వానలు కురుస్తున్నా, అవి పైర్లకు ఉపయోగపడని పరిస్థితి నెలకొనడంతో జిల్లాలో పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొంది.

● 2.60 లక్షల హెక్టార్లలో సాగు

జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 2.47 లక్షల హెక్టార్లకు గాను, ఈ యేడాది 2.60 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేశారు. ఇందులో అత్యధికంగా పత్తి 91,460 హెక్టార్లలో సాగు చేశారు. కంది 68,175 హెక్టార్లలో, మొక్కజొన్న 44,278, జొన్న 15,866, వరి 16,161 హెక్టార్లలో సాగయ్యింది. మరో 24 వేల హెక్టార్లలో ఇతర పంటలు సాగయ్యాయి.

● తాజా వానలతో పైర్లకు కాస్త జీవం

జూన్ తర్వాత వానలు మొఖం చాటేయడంతో జిల్లాలో మొక్కజొన్న, కంది, పత్తి, జొన్న పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. పూతదశలో ఉండాల్సిన మొక్కజొన్న పైర్లకు సరైన సమయంలో నీరందకపోవడంతో ఎండిపోయింది. పైరు ఏపుగా పెరిగి, పూతదశలో బలంగా ఉండాల్సిన పత్తి కూడా ఎండుతోంది. ఎదుగుదల లేక పత్తి మొ క్కలు కుచించుకుపోయాయి. చెట్టుకు 50 నుంచి 70 వరకు కాయలు ఉండాల్సి ఉండాల్సిన ఈదశలో కేవలం 20 నుంచి 30 కాయలకే పరిమితమయ్యాయి. జొన్న పంట కూడా ఎండింది. ఈ పరిస్థితుల్లో అల్పపీడన ప్రభావంతో జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వానలతో మెట్ట పంటలకు కాస్త జీవం వచ్చింది. ప్రధానంగా వాడుమొఖం పట్టిన మొక్కజొన్న, జొన్న, కంది పైర్లకు ఊరట దక్కింది. పూత దశలో ఉన్న పత్తి పైర్లకు సైతం ఈవాన కాస్త జీవం పోసినట్లేనని రైతులు చెబుతున్నారు. కానీ మరో బలమైన వాన కురిస్తేనే పూతదశలో ఉన్న పత్తి పైర్లు పిందె, కాయదశకు చేరుకుంటాయని, వాడుముఖం పట్టిన మొక్కజొన్న పైర్లు కంకిదశకు వస్తాయని చెబుతున్నారు.

● ఏడు మండలాల్లో అతి తక్కువ వర్షపాతం

కరువు ఛాయలు నెలకొంటున్న ఈయేడాది జిల్లాలోని ఏడు మండలాల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఇప్పటి వరకు సగటున 332.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉంటే, 311.4 మిల్లీ మీటర్ల వాన కురిసింది. అయితే పేరుకు వర్షపాతం నమోదవుతున్నా, ఒకటి రెండు తప్ప బలమైన వానలు పడ్డ సంఘటనలు లేవు. జిల్లా అంతటా ఉన్న పరిస్థితికి భిన్నంగా ఏడు మండలాల్లో మరింత గడ్డు పరిస్థితి నెలకొంది. కృష్ణా మండలంలో గరిష్టంగా 93 శాతం తక్కువగా కేవలం 22.5 మి ల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఈ మండలంతో పాటు మరో ఆరు మండలాల్లోనూ సాధారణం కంటే 30 నుంచి 60 శాతం తక్కువ వాన కురిసింది. రాజాపూ ర్, బాలానగర్, భూత్పూర్, మూసాపేట, మహబూబ్‌నగర్ రూరల్, హన్వాడ మండలాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

నదీజలాల హక్కుల కోసం

నేడు ధర్నాలు

14 నియోజకవర్గ కేంద్రాల్లో పూర్తయిన ఏర్పాట్లు

విజయవంతానికి ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల కార్యాచరణ

ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే యోచన

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం కోసం, పాలమూరు నుంచి డిండికి నీటి తరలింపుని అడ్డుకోవడం కోసం పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాలో కొనసాగుతున్న జల ఉద్యమం వేడెక్కింది. కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ, తెలంగాణ ఇంటిపార్టీ, పాలమూరు అధ్యయనవేదిక, జిల్లా జేఏసీ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించే ధర్నాలకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. గతానికి భిన్నంగా పాలమూరుకు నదీ జలాల్లో న్యాయమైన వాటా దక్కించుకోవడమే ఏకైక లక్ష్యంతో సాగుతున్న ఈ ఉద్యమం ప్రజల్లో చర్చకు దారి తీస్తోంది. ధర్నాల అనంతరం మరింత బలంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు కార్యాచరణ సిద్ధమవుతోంది.

● ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే యోచన

సోమవారం నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు సిద్ధమయ్యాయి. ఈ మేరకు అన్ని స్థాయిల్లో ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డీకే అరుణ, చిన్నారెడ్డి, వంశీచంద్ రెడ్డి ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. జేఏసీ చైర్మన్ కోదండరామ్ నారాయణపేట, కొడంగల్‌లో జరిగే ధర్నాల్లో పాల్గొంటారని పాలమూరు అధ్యయన వేదిక పేర్కొంది. మహబూబ్‌నగర్‌లో ధర్నాను సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ ప్రారంభిస్తారని, అక్కడి నుంచి ఆయన జడ్చర్ల, కల్వకుర్తిల్లో చేపట్టే ధర్నాల్లోనూ మాట్లాడతారని తెలిపింది. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మహబూబ్‌నగర్‌తో పాటు 11 నియోజకవర్గాల్లో జరిగే ధర్నాలను పర్యవేక్షించనున్నారు. డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బక్కని నరసింహులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మల్లురవి, కొత్తకోట దయాకర్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిత్తరంజన్ దాస్, యడ్మకిష్టారెడ్డి, వంశీకృష్ణ, జేఏసీ జిల్లా చైర్మన్ రాజేందర్‌రెడ్డి, దేవరకద్ర కాంగ్రెస్ ఇన్ చార్జి పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి ఎన్ పీ వెంకటేX ధర్నాలు విజయవంతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కృష్ణా జలాల పునఃపంపిణీ చేపట్టాలి

● అప్పుడే పాలమూరుకు న్యాయం

● ఇప్పుడు జరగకపోతే భవిష్యత్ అంధకారమే

● 'ఆంధ్రజ్యోతి'తో సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్



(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) కృష్ణా జలాల పునఃపంపిణీ చేపట్టాలని ప్రముఖ సామాజికవేత్త, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు..

పాలమూరుకు శతాబ్దకాలంగా అన్యాయం

ఉమ్మడి జిల్లాకు శతాబ్దకాలంగా అన్యాయం జరిగింది. కృష్ణా నదీ జలాల్లో న్యాయమైన వాటా దక్కకపోవడంతో వనరులు లేక ఉపాధి కోసం వలసలు పోయారు. ఆకలి చావులు, వలస ప్రాంతాల్లో మరణాలు సంభవించాయి. వీటన్నింటినీ సరిదిద్దాలంటే కృష్ణా జలాల్లో పాలమూరుకు సహజమైన, న్యాయబద్ధమైన వాటా ఇవ్వాలి.

పాలమూరు నీటి సమస్యను దేశవ్యాప్తంగా ప్రచారం చేశాం

తెలంగాణ ఉద్యమ సమయంలో పాలమూరు నీటి సమస్యను కూడా దేశవ్యాప్తంగా ప్రచారం చేశాం. రాష్ట్రం వచ్చాక పాలమూరుకు న్యాయం జరుగుతుందని, నదీ జలాల కేటాయింపుల్లో మరీ వెనకబడిన జిల్లాకు ఎక్కువ నీటిని కేటాయిస్తారని, న్యాయబద్ధంగా నీటి పంపిణీ జరుగుతుందని ప్రజలంతా ఆశించారు.

పాలమూరు పథకం ఆలోచనతో ప్రజల్లో రేకెత్తిన ఆశలు

నీళ్లు పొందడం అసాధ్యమని అనుకుంటున్న సందర్భంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి ఆలోచన జరగడంతో ప్రజల్లోనూ ఆశలు రేకెత్తాయి. తమకూ నీళ్లొస్తాయనే నమ్మకం పెరిగింది. స్వరాష్ట్రం వచ్చాక తప్పనిసరిగా నీటి పంపిణీ జరుగుతుందని విశ్వసించారు.

న్యాయంగా, ప్రమాణాల మేరకు నీటి పంపిణీ జరగడం లేదు

స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక మూడేళ్ల అనుభవాలను పరిశీలిస్తే రాష్ట్రంలో నీటి పంపిణీ న్యాయబద్ధంగా, ప్రమాణాల మేరకు జరగడం లేదని అనిపిస్తోంది. వెనుకబాటుతనం, పేదరికం, వర్షపాతం, కరువు దృష్ట్యా నీటిని పంపిణీ చేయాల్సి ఉంది. వర్షాభావ ప్రాంతాలకు నదులు అందుబాటులో ఉన్నప్పుడు నది నీటిని అందించడమే తప్ప వేరే ప్రత్యామ్నాయం ఉండ దు. ఈ ప్రమాణలన్నింటినీ కనీసం పట్టించుకోకుండా ఇవాళ తెలంగాణ ప్రభుత్వం ఏకపక్షంగా నీళ్లను కేటాయిస్తోంది.

అడగాల్సిన అవసరం లేకుండానే నీళ్లిస్తే ఈ సమస్య వచ్చేది కాదు

తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రం వచ్చాక తప్పనిసరిగా న్యాయబద్ధంగా పాలమూరు జిల్లాకు నీటిని ఇస్తారనే విశ్వాసం ఉండేది. రాష్ట్రం వచ్చి మూడేళ్లయినా ఆసమస్యపై ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కల్పించలేకపోవడం వల్లే ఇది మళ్లీ ఒక సమస్యగా ముందుకొచ్చింది. కృష్ణా జలాలను పునఃపంపిణీ చేయాలనే డిమాండ్ న్యాయమైనది కాబట్టే దాన్ని సాధించుకునేందుకు పాలమూరు ప్రజలు విశ్వాసంతో ముందుకెళుతున్నారు.

పాలమూరుకు ఇప్పుడు న్యాయం జరగకపోతే భవిష్యత్ అంధకారమే

స్వరాష్ట్రం సిద్ధించిన ఈ సందర్భంలో పాలమూరు ప్రజలకు నదీ జలాల్లో న్యాయం జరగాల్సి ఉంది. ఈ సందర్భంలో న్యాయమైన వాటా దక్కకపోతే భవిష్యత్ అంధకారమవుతుంది. న్యాయమైన హక్కుని సాధిం చుకునేందుకు జిల్లాలోని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యా యులు, మేధావులంతా కలిసి ఉద్యమించడం సంతోషకరం.

డిండికి నీటితరలింపుపై చర్చను కొట్టేయడం సరికాదు

పాలమూరు నుంచి డిండికి నీటిని తరలించే అంశంపై పాలమూరు ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. స్వయంగా అధికారపార్టీకి చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలే దీనిపై పునరాలోచించాలని సీఎంకు లేఖ రాశారు. ఈ అంశంపై మేం ప్రజలను రెచ్చగొడుతున్నామని ప్రచారం చేయడం సమంజసం కాదు. డిండికి నీటిని తరలించే అంశంపై జరుగుతున్న చర్చ మరింత ఆరోగ్యకరంగా జరగాలి. వాస్తవాలను దగ్గరపెట్టుకొని, సాధ్యాసాధ్యాలపై చర్చ జరగాల్సి ఉంటే, ఆచర్చనే ప్రభుత్వం కొట్టివేయడం సరికాదు.

శ్రీశైలం కంటే ముందే పాలమూరుకు నీటిని తీసుకోవాలనే మా అభిప్రాయాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు

పాలమూరు ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం నుంచి నీటిని తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జూరాల నిండాక, జిల్లా నుంచి కిందకు వెళ్లే నీరే అంతదూరం వెళ్లాక తీసుకునే బదులు, ముందే తీసుకోవాలని మేం చెబుతున్నాం. దీన్ని ప్రభుత్వం తప్పుగా అర్థం చేసుకొంది.

ధర్నాలను విజయవంతం చేయాలి

కృష్ణా జలాల్లో పాలమూరుకు న్యాయమైన వాటా దక్కించుకునేందుకు సోమవారం నిర్వహించతలపెట్టిన అఖిలపక్ష ధర్నాలను విజయవంతం చేయాలి. గతానికి భిన్నంగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, ఇతర ప్రజాస్వామికవాదులు కలిసి రావడం ప్రశంసనీయం. నీటిలో హక్కు సాధించుకునేంత వరకు ఈ ఉద్యమం కొనసాగిద్దాం.



వేడుకలపై పోలీస్ నిఘా..!

- అన్ని మండపాల వద్ద పోలీస్ పహారా
- స్వయంగా పర్యవేక్షిస్తున్న ఎస్పీ

మహబూబ్‌నగర్ క్రైం : గణేష్ చవితి, బక్రీద్ వేడుకలు ఒకేసారి రావడంతో పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. బందోబస్తును పటిష్ఠం చేసింది. ఇప్పటికే పలు ప్రాంతాలలో ఇరువర్గాల మతపెద్దలతో శాంతి సమావేశాలు నిర్వహించిన పోలీస్‌శాఖ అన్ని మండపాల వివరాలు సేకరించి బందోబస్తు, పెట్రోలింగ్ నిర్వహిస్తోంది. ఇనX చార్జి ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్ తన మార్క్‌ను చూపిస్తూ స్వయంగా ఆయనే రంగంలోకి దిగి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శాంతిభద్రతలకు ఎక్కడ ఇబ్బంది తలెత్తినా ఉపేక్షించబోనని పోలీసు అధికారులు, సిబ్బందికి స్పష్టమైన సంకేతాలు జారీ చేయడంతో అన్ని స్థాయిల అధికారులు అప్రమత్తమై వేడుకలపై పహారా కాస్తున్నారు. స్వయంగా ఎస్పీ కల్మేశ్వర్ మండపాల వద్దకు చేరుకుని నిర్వాహకులతో మాట్లాడుతూ శాఖా పరంగా ఎక్కడైనా లోటుపాట్లు ఉన్నాయా..? ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవాలి..? నిబంధనల మేరకు మండపాలు ఏర్పాటు చేశారా లేదా వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఆరు రోజులకే నిమజ్జ కార్యక్రమం ఉండటంతో ముందుగా పాలమూరుపైనే దృష్టి సారించారు. జిల్లా కేంద్రంలోనే దాదాపు 600 విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇందులో 300కు పైగా పెద్ద విగ్రహాలే ఉన్నాయి. ఉదాహరణకు రూరల్ పోలీస్‌స్టేషనX పరిధిలో చిన్నాపెద్ద కలిపి 300 విగ్రహాలను ఏర్పాటు చేయగా, ఈ ప్రాంతాన్ని ఆరు భాగాలుగా విడదీసి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఒక్కో విభాగానికి 50 వరకు మండపాలను కేటాయించారు. 4-6 మంది కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు. వీళ్లు నిరంతరం వాళ్ల పరిధిలో ఉన్న మండపాలను పర్యవేక్షిస్తుంటారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఆరుగురు సిబ్బందితో పికెటింగ్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నిమజ్జనానికి అన్ని ప్రాంతాల నుంచి పోలీసులు ఇక్కడికి బందోబస్తుకు రానున్నారు. దీని తర్వాత ఊట్కూర్‌కు వెళ్లనున్నారు. ఆ తర్వాత నారాయణపేటలో 11 రోజులకు గణేష్ నిమజ్జనం చేయనున్నారు. ఇక్కడ నిమజ్జనం రెండ్రోజుల పాటు సాగనుండటంతో పోలీసులు నారాయణపేటపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇంటెలిజెనX్స, స్పెషల్ బ్రాంచX విభాగాలు కూడా బందోబస్తుపై దృష్టి సారించాయి. ఎక్కడైనా లోపాలుంటే వెంటనే సరి చేసేందుకు చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారు.



జిల్లా కేంద్రంలోని నలంద ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సారా నిర్మూలనకు కృషి

- ఎక్సైజ్ ఎస్సై బాల్‌రాజ్



గండీడ్ : మండలంలో నాటు సారాను నిర్మూలించేందుకు కృషి చేస్తూ ప్రతి నిత్యం ముమ్మర తనిఖీలు చేపడుతున్నామని ఎక్సైజ్ ఎస్సై బాల్‌రాజ్ అంటున్నారు. గతంలో సారా విక్రయించిన వారికి ఉపాధి కల్పించేందుకు గేదెలను, ఆటోలు అందిస్తున్నామంటున్నారు. స్థానికంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

గతంలో సారా అమ్మి మానేసిన వారికి జీవనోపాధి కింద ఏం చేశారు..?

216 జీఓ ప్రకారం 2015 సంవత్సరంలో 40మందిపై కేసులు నమోదు కాగా, అందులో ఎస్టీ 11, ఎస్సీ 2, బీసీ 27 మంది ఉన్నారు. ప్రస్తుతం 21 మంది గాను ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున 17 పాడి గేదెలు, 4 ఆటోలు పంపిణీ చేశాం.

మండలంలో గీతా కార్మిక సంఘాలు, టీఎఫ్‌టీలు ఎన్ని ఉన్నాయి..?

మండలంలో 17 టీఎఫ్‌టీలు, 4 గీతా కార్మిక సంఘాలు ఉన్నాయి.

ఇప్పుడు కూడా పలు తండాల్లో సారా విక్రయిస్తున్నారని ఆరోపణలున్నాయి..?

మండలంలోని ప్రతి తండాల్లో తనిఖీలు చేస్తున్నాం. ఎవరైన విక్రయించినా, తయారు చేసినా తమ దృష్టికి వస్తే జైలుకే పంపించాల్సి వస్తుంది.

మీరందిస్తున్న గేదెలను లబ్ధిదారులు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి..?

ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఉపాధి కోసం అందించిన గేదెలను విక్రయించినట్లు మా దృష్టికి వస్తే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్థులను ప్రభుత్వం జప్తు చేసుకుంటుంది. ఎవ్వరు కూడా అలా విక్రయించడానికి వీలు లేదు.

పూజలందుకుంటున్న గణనాథులు



హన్వాడలో లంబోదరుడికి పూజలు చేస్తున్న భక్తులు



నంచర్లలో ప్రతిష్ఠించిన గణనాథునికి పూజలు చేస్తున్న యువజన సంఘం సభ్యులు

హన్వాడ : వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ప్రతిష్ఠించిన గణనాథుల విగ్రహాలు ప్రత్యేక పూజలందుకుంటున్నాయి. మూడోరోజు ఆదివారం వివిధ రూపాల్లో ఉన్న గణనాయకులను భక్తులు దర్శించుకున్నారు. నాయినోనిపల్లిలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిమ మండలంలోనే వినూత్న రీతిలో ఉంది. ఆంజనేయస్వామి, ఎస్సీ కాలనీలోని గణనాథుల వద్ద అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచX అరుణ పాల్గొన్నారు. పెద్దదర్‌పల్లి, వేపూర్, ఇబ్రహీంబాద్ తదితర గ్రామాల్లో పూజలు, పుల్పవానిపల్లిలో నిమజ్జనం నిర్వహించారు.

గండీడ్ : మండలంలోని నంచర్ల, మహ్మదాబాద్ గ్రామాల్లో మట్టితో తయారు చేసిన 6 ఫీట్ల ఎత్తున్న వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించగా, మూడో రోజు ప్రత్యేక పూజలు చేశారు. నంచర్ల గ్రామంలో జాగృతి యువజన సంఘం ఆధ్వర్యంలో, మహ్మదాబాద్‌లో ఆదర్శ యువజన సంఘాలు మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించాయి. ఆయా కార్యక్రమాల్లో జాగృతి యువజన సంఘం అధ్యక్షుడు మెకానిక్ అంజి, ఉపాధ్యక్షులు వెంకటేష్, నాయకులు పెంటయ్య, రవి, మహేందర్, చంద్రయ్య, హన్మంతు, సత్తయ్య, శ్రీను, రాజు, గిరిలతో పాటు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతనX పల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద జై గణేశX యువజన సంఘం సభ్యులు సంజీవరెడ్డి, రాకమయ్య, రాజేందర్‌రెడ్డి, రాఘవేంద్రచారి తదితరులు 20 ఏళ్లుగా ప్రతి ఏడాది గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కోటకదిర, మన్యకొండ స్టేజీ, ఓబ్లాయపల్లిలలో యువకులు పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాంరెడ్డి, అనిల్‌రెడ్డి, రాజు ఉన్నారు.



పోతనX పల్లిలో ఏకదంతుడికి పూజలు చేస్తున్న యువకులు

'నియోజకవర్గాల్లో ధర్నాలు శాంతియుతంగా నిర్వహించాలి'

మహబూబ్‌నగర్ : కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయే నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పాలమూరు నుంచి డిండికి నీటి తరలింపును అడ్డుకోవడం లాంటి అంశాలతో సోమవారం ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో చేపట్టనున్న ధర్నాలను శాంతియుతంగా నిర్వహించాలని పాలమూరు అధ్యాయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పాలమూరు అధ్యాయన వేదిక, జిల్లా జాయింట్ యాక్షనX కమిటీ, టీడీపీ, వామపక్షాలు కలిసి వచ్చే ప్రజాస్వామిక శక్తులు సోమవారం నిర్వహించే ధర్నాలో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. పాలమూరు ప్రజల హక్కులను ప్రభుత్వానికి తెలియజేసేందుకు సోమవారం నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'ఆరోగ్య కేంద్రానికి ఆధార్‌తో రావాలి'

హన్వాడ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఆధార్ తప్పనిసరిగా తీసుకురావాలని వైద్య సిబ్బంది పోస్టర్ వేశారు. ముందస్తుగా వచ్చే వారికి, చిన్నచిన్న రోగాలతో, జ్వరాలతో వచ్చే వారు ఇది గమనించి రెండోసారి వచ్చేటప్పుడు ఖచ్చితంగా ఆధార్‌కార్డును తీసుకువచ్చేలా బోర్డును ఏర్పాటు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

భూనిర్వాసితులతో నేడు నాగం ముఖాముఖి

మహబూబ్‌నగర్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల భూనిర్వాసితులను కలిసి వారి సమస్యలు తెలుసుకునేందుకు సోమవారం యాత్ర నిర్వహించనున్నట్లు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దనX రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. భూనిర్వాసితులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుంటామని, న్యాయబద్ధమైన పరిహారం పొందేందుకు వారికి మద్దతుగా నిలుస్తామని, యాత్రను విజయవంతం నాగం కోరారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా సురేష్

గండీడ్ : ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఎం.సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని నంచర్లలో గల పల్లవి కళాశాలలో ఆదివారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి సోమశెట్టి సాయికిషోర్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా సంతోష్‌కుమార్, టి.రాజయ్య, సభ్యులుగా అనంతయ్యగుప్త, సురేష్‌కుమార్, నర్సింహులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, బి.నర్సింహులు, రమేష్ కుమార్, రాజయ్య పాల్గొన్నారు.



ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కివస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సంచారజాతులకు న్యాయం

- బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్



ఆంజనేయులుగౌడ్‌కు తోలు బొమ్మలను అందిస్తున్న వివిధ సంచారజాతుల వారు

గద్వాలటౌన్: పుట్టుకతోనే కళానైపుణ్యం సొంతం చేసుకున్న సంచార జాతులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయులుగౌడ్ హామీ ఇచ్చారు. సంచార జాతుల విముక్త దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవనం వద్ద సంచారజాతుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో 11కోట్ల మంది జనాభా ఉన్న సంచారజాతులకు తగిన న్యాయం జరిగేలా బాలకృష్ణ సిద్ధంరేణు కమిషన్ చేసిన సిఫార్సులు ఏళ్లు గడుస్తున్నా అమలుకాకపోవడం సంచారజాతులకు శాపంగా మారిందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో రాష్ట్రంలో 3.20వేల మంది గుడిసెల్లో నివసిస్తున్నారని, 9లక్షల కుటుంబాలకు కనీసం భూమి లేదని తేలిన నేపథ్యంలో వారి అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి తక్షణ స్పందన చూపారన్నారు. కనీసం గుర్తింపు కూడా లేని కులాలకు న్యాయం జరిగేలా, ఆయా కులాలు గురించి అధ్యయనం చేసేందుకు బీసీ కమిషన్‌కు ఆయన ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 20కులాలు ఏ జాబితాలో లేవని, వారంతా సంచార జాతుల వారేనని పేర్కొన్నారు. బ్రాహ్మణిజాన్ని, ఆధిపత్య ధోరణిలను ప్రశ్నించిన శైవమతం ప్రచారాన్ని నిర్వహించే సంచార జాతులు, చరిత్రను వర్తమానానికి అందించే నిజమైన కళాకారులన్నారు. సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటనారాయణ మాట్లాడుతూ సంచార జాతుల వారికి 200సంవత్సరాలుగా అన్యాయం జరుగుతోందన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, పొన్నాల కుమార్, ఇన్‌చార్జి చెన్నయ్య, డాక్టర్ కళాదాసరి రంగ, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధసంచార జాతుల వారు తమ స్థితిగతులను వివరిస్తూ ప్రభుత్వపరంగా సహాయం అందజేయాలని, కుల జాబితాల్లో చోటు కల్పించాలని బీసీ కమిషన్‌సభ్యుడు ఆంజనేయులుగౌడ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

'పేద రెడ్ల సంక్షేమానికి కృషి చేస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

వెల్దండ : సమాజ సేవలో పాలమూరు రెడ్డి సేవాసమితికి ప్రత్యేక స్థానం ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో పాలమూరు రెడ్డిసేవా సమితి నియోజకవర్గస్థాయి సమావేశం తాలూకా అధ్యక్షుడు తలసాని లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరగ్గా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది రెడ్డి కులస్థులు ఆర్థికంగా లేని పరిస్థితుల్లో బాధలను తమలోనే దిగమింగుకుని బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డి కులస్తులకు కల్యాణలక్ష్మి పథకం వర్తింపజేసేందుకు ప్రభుత్వం ఈబీసీ సర్టిఫికెట్లు ఇవ్వకూడదని మెలిక పెట్టిందని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై చర్చించి సానుకూలంగా జీవో వచ్చేలా కృషిచేస్తామని పేర్కొన్నారు. వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తిలో నిర్మించే రెడ్డిసేవాసమితి కమ్యూనిటీ భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఇతర దేశాల్లో స్థిరపడ్డ వారు పేదరెడ్డి కులస్తులను ఆదుకోవాలని కోరారు. రెడ్డి కులస్తులకు కల్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేస్తోందన్నారు. ప్రతి రెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డిని సమితి సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ విజితారెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, జిల్లా, తాలూకా నాయకులు సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, పావనిరెడ్డి, వసంతరెడ్డి, బండెల రాంచంద్రారెడ్డి, డాక్టర్ హరికాంత్, శ్రీలత, మాధవరెడ్డి, ఎమ్మె ల్యే సతీమణి అశ్లేషారెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులున్నారు .

రెండు తలల దూడ జననం

కొత్తకోట: ఓ గేదెకు రెండు తలల దూడ పుట్టిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రైతు సత్యారెడ్డి గేదెకు రెండు తలల దూడ పుట్టిందన్న విషయం గ్రామస్థులకు తెలియడంతో గుంపులుగా వచ్చి చూశారు. కొంతసేపటి తర్వాత దూడ మృతి చెందింది. జన్యులోపం కారణంగా రెండు తలల దూడ జన్మించిందని పశువుల డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు.



రెండు తలల దూడ కళేబరం

చవితి వేడుకల్లో ప్రమాదం

- మండపం వద్ద విద్యుదాఘాతంతో ఆరుగురికి గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడిన రాఘవ

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ :వినాయక చవితి వేడుకల్లో ప్రమాదం చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని తూడుకుర్తిలో గణేష్ మండపంలో విద్యుదాఘాతానికి గురై ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్‌కు తరలించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణేష్ మండపంవద్ద ఇనుప స్తంభానికి గ్రీస్ రుద్ది (జారుడు స్తంభం) ఆట నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో పొడవైన ఇనుప స్తంభాన్ని భూమిలో పాతుతుండగా పొరపాటున 11కేవీ వైర్లకు తగిలింది. దీంతో స్తంభాన్ని ఎత్తుతున్నవారంతా విద్యుదాఘాతానికి గురై పడిపోయారు. గ్రామస్థులు 108లో వారిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన రాఘవ పరిస్థితి విషమంగా ఉండడంతో అతన్ని మహబూబ్‌నగర్‌కు తరలించారు. గాయపడిన సిద్ధు, శివకుమార్, రాజ్‌కుమార్, కురుమూర్తి, రవిలకు నాగర్‌కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

రేపటి నుంచి ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్

- అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నాగర్‌కర్నూల్ టౌన్: ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ప్రారంభమవుతాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 100, 800 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ నాలుగు విభాగాల్లో అండర్-14, 16, 18 స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడారులకు భోజన వసతి ఉంటుందని మంగళవారం ఉదయం 8గంటలకు మైదానానికి చేరుకొని నిర్వాహకులకు రిపోర్టు చేయాలని సూచించారు. గెలుపొందిన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి దుర్గం కృష్ణప్రసాద్‌గౌడ్, డీఈఓ కార్యాలయ ఈఓ శ్రీధర్, లింగాల ఎంపీపీ మంజుల పాల్గొన్నారు.

మంగళవారం నాటి పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు విధులు నిర్వహించాలని డీఈఓ జనార్దన్‌రావు ఆదేశానుసారం వారు సోమవారం ఉదయం 9గంటలకు పైకా భవనం నందు రిపోర్టు చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి దుర్గం ప్రసాద్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

బస్సు ఢీ: 9 గొర్రెల మృతి

మానవపాడు : జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం బోరవెల్లి స్టేజి సమీపంలో రోడ్డు పక్కన మేస్తున్న గొర్రెలపైకి బస్సు దూసుకెళ్లడంతో 9 గొర్రెలు మృతి చెందాయి. బాధితులు, స్థానికుల కథనం మేరకు మానవపాడుకు చెందిన శ్రీనివాసులు, రాముడులకు ప్రభుత్వ సబ్సిడీ కింద గొర్రెలు వచ్చాయి. మేపుకెళ్లి జాతీయ రహదారి వెంట వస్తుండగా కర్నూ లు నుంచి గద్వాల వైపు వెళ్తున్న బస్సు అతి వేగంగా గొర్రెలపైకి దూసుకెళ్లింది. దీంతో 9 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 10 గొర్రెలు గాయపడినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.



గొర్రెల కళేబరాలు

ఘనంగా బల్‌రాం జయంతి

నారాయణపేట రూరల్ : మండలంలోని శేర్నపల్లిలో బల్‌రాం జయంతి ఉత్సవాలను ఆదివారం రైతులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బల్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెర్లగుండప్ప, ఎం.వీరప్ప, నర్సిములు, వెంకటప్ప, కిష్టారెడ్డి, జగదీశ్, కోళ్ల మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో బీకేఎస్ ఆధ్వర్యంలో బల్‌రాం చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు.

దామరగిద్ద : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీకేఎస్ ఆధ్వర్యంలో బల్‌రాం జయంతిని నిర్వహించారు. పశుపోషణ చేసే రైతులను ఘనంగా సన్మానించారు.

ప్రజలను మభ్య పెట్టేందుకే సర్వేలు : కాంగ్రెస్

ధన్వాడ : హామీలను అమలు చేయడంలో విఫలమైన టీఆర్‌ఎస్ ప్రభుత్వం సర్వేల పేరుతో నాటకాలాడుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి నరహరి ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు.

'వైద్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి'

ధన్వాడ : ఆర్యవైశ్య పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుంకు ఉమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి కులానికి కార్పొరేషన్ , ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆర్యవైశ్యులను విస్మరించడం అన్యాయమన్నారు. సమావేశంలో కాపర్తి చంద్రశేఖర్, బాలయ్య బారయ్యశెట్టి, బద్రినారాయణ, వీరేష్, సుంకురమేష్ శెట్టి ఉన్నారు.

లింగంపల్లి రోడ్డును బీటీగా మార్చాలి : బీజేపీ

ధన్వాడ : పేట, ధన్వాడ మండలాల ప్రజల సౌకర్యార్థం లింగంపల్లి రోడ్డును బీటీగా మార్చాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు లంకాల శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

బోరు డ్రిల్లింగ్‌ను ప్రారంభించిన ఎంపీపీ

మరికల్ : నీటిఎద్దడి ఉన్న స్థానిక వార్డుల్లో ఆదివారం ఎంపీపీ శశికళ, సర్పంచ్ లక్ష్మి బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించి మాట్లాడారు. నీటిఎద్దడి ఉన్న విషయం గుర్తించి 14వ ఆర్థిక సంఘం నిధుల కింద బోరును మంజూరు చేయించి డ్రిల్ చేయించామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వీరన్న, సౌభాగ్యలక్ష్మి, రామస్వామి, రాములు, ముకుందారెడ్డి, జగదీశ్వర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

'క్రీడల్లో ప్రతి విద్యార్థి రాణించాలి'

దామరగిద్ద : ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి నైపుణ్యాన్ని చాటాలని హెడ్ కానిస్టేబుల్ యాదయ్య కోరారు. వినాయకచవితి సందర్భంగా ఆదివారం స్థానిక ఈదేశ్వర్‌నగర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో యశ్వంత్ , రవికుమార్, నరేష్ పాల్గొన్నారు.

'మహాధర్నాను జయప్రదం చేద్దాం'

నారాయణపేట రూరల్ : పేట-కొడంగల్ ఎత్తిపోథల పథకాన్ని చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆదివారం కోటకొండలో ప్రచారం నిర్వహించారు. పేటలోని సత్యనారాయణ చౌరస్తాలో సోమవారం నిర్వహించనున్న మహాధర్నాకు భారీగా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యాదగిరి, నర్సిములు, హాజీమల్లంగ్, వెంకట్రాములు, ఇస్మాయిల్, రఫీక్, సలీం పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : జీఓ 69ను అమలు చేయాలని కోరుతూ స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో సోమవారం మహాధర్నా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సరాఫ్‌కృష్ణ, నర్సింహారెడ్డి, రాము ఓ ప్రకటనలో తెలిపారు.

మాల ఐక్యవేదిక జిల్లా సభ్యుడిగా రాములు

నారాయణపేట రూరల్ : మాల ఐక్యవేదిక జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా మండలంలోని కోటకొండకు చెందిన ఎం.రాములును ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండబీ అతిథి గృహంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీలో అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా హన్మంతు ఉన్నారు.

డివిజన్‌లో మోస్తరు ముసురు వర్షం

నారాయణపేట రూరల్ : డివిజన్‌లో శనివారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. దామరగిద్ద మండలంలో అత్యధికంగా 24 మి.మీ., పేటలో 10 మి.మీ., మాగనూర్‌లో 10 మి.మీ., ధన్వాడలో 18.2 మి.మీ., కోస్గిలో 17 మి.మీ., మద్దూర్‌లో 13 మి.మీ., నర్వలో 5.6 మి.మీ., కృష్ణలో 1మి.మీ., ఊట్కూర్‌లో 5మి.మీ. వర్షపాతం నమోదైంది.

కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రదానం

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండలో గణేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు ఆదివారం బహుమతులందించారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ పోటీల్లో 22 జట్లు పాల్గొనగా ఫైనల్‌లో మరికల్, మస్తీపూర్ జట్లు తలపడ్డాయి. విజేతగా మస్తీపూర్ జట్టుకు రూ.10,116, మరికల్‌కు రెండో బహుమతి కింద రూ.5,116ల నగదును మహేందర్ అందించారు. కార్యక్రమంలో శివచందర్‌గౌడ్, కావలి వెంకటేశ్, చెన్నప్పగౌడ్, ఇస్మాయిల్, బల్లచంద్రప్ప, చెవుల కన్నప్ప, సలీం ఉన్నారు.

'భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేయాలి'

నారాయణపేట టౌన్ : భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు నిర్వహించి వచ్చేనెల 5న సాయంత్రం ఐదులోపు నిమజ్జనం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో సూచించారు.

ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందాం

- శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్

దామరగిద్ద : శాలివాహన కుమ్మరులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేద్దామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్ అన్నారు. ఆదివారం మండలంలోని క్యాతన్ పల్లి వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన ఆ సంఘం మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమ్మరులకవసరమయ్యే ముడి సరుకును అందించాలని, ప్రతి గ్రామంలో ఆముల ఏర్పాటు కోసం స్థలాన్ని చూయించాలని, కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింగప్ప, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, వెంకటేష్, సహాయ కార్యదర్శిగా రవికుమార్, కోశాధికారిగా గోపాల్, ప్రధాన కార్యదర్శిగా లాలప్పతో పాటు పదిమందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకట్రాములు, రాజు, దత్తు ఉన్నారు.


శాలివాహన సంఘం మండల సమావేశంలో మాట్లాడుతున్న కాశీనాథ్

ప్రత్యేక పూజలందుకుంటున్న గణనాథుడు


అంత్వార్‌లో పూజల్లో పాల్గొన్న చిన్నారులు


గోటూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ, అంత్వార్, బోయిన్‌పల్లి, అప్పిరెడ్డిపల్లి, కొల్లంపల్లి, జాజాపూర్ అప్పక్‌పల్లి తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేపడుతున్నారు.

- శేర్నపల్లి పోషమ్మ చౌరస్తా వద్ద ప్రతిష్ఠించిన ప్రతిమకు యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పూజలు నిర్వహించి అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెర్ల గుండప్ప, యువకులు గోవిందు, వెంకటేశ్, గోపాల్, శ్రీనివాస్, పరుశురాం, రాము తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : మండలంలోని గోటూర్ బస్టాండ్ వద్ద ప్రతిష్ఠించిన 12 ఫీట్ల వినాయకుడికి వివేకానంద యూత్ సభ్యులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంది వెంకటయ్య, రాంగోపాల్, బుచ్చన్న, వెంకటేష్, మోహన్ , వెంకట్‌రెడ్డి, బసిరెడ్డి, కె.మోహన్ ఉన్నారు.

దామరగిద్ద : మండలంలోని వివిధ గ్రామాల్లో గల మంటపాల్లో కొలువైన వినాయకులకు 3వ రోజు భక్తులు పూజలు నిర్వహించగా, నిర్వాహకులు తీర్థ ప్రసాదాలందించారు.

తెచ్చిన వాహనంలోనే పూజలు

మరికల్ : స్థానిక రెడ్డికాలనీలో వినాయకుడిని తెచ్చిన వాహనంలోనే ప్రతిష్ఠి అక్కడే పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారమూ పూజలు కొనసాగించారు. చవితి రోజు భారీ వర్షం రావడంతో చేసేదిలేక విగ్రహాన్ని తెచ్చిన వాహనంలోనే ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

గణేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నదానం

నారాయణపేట టౌన్ : స్థానిక గాంధీనగర్ గణేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేపట్టారు. అంతకుముందు వినాయకుడికి పూజలు చేశారు. కార్యక్రమంలో నవీన్ కుమార్, ప్రమోద్, షామిల్, వెంకటేష్, నాగేందర్, కర్లి వరప్రసాద్, కాకర్ల భీమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- స్థానిక శక్తిపీఠంలో ఆదివారం నిర్వహించిన గణపతి హోమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక పూజల్లో పాల్గొన్న జైపాల్‌రెడ్డి

స్థానిక ఆర్యవైశ్య, యువజన సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడికి కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి సరాఫ్ కృష్ణ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య, యువజన సంఘాల ఆధ్వర్యంలో జైపాల్‌రెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో అన్ పూర్ సుజేంద్ర, రఘునాథ్‌గుప్తా, పూరి వెంకటేష్, వెంకోబా, రమేష్, సురపురం లక్ష్మీకాంత్ , నవీన్ , రాంనరేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని మైనార్టీలు జైపాల్‌రెడ్డిని సన్మానించారు.

'రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి'

ధన్వాడ : మురికి గుడ్డలు ఉతికి జీవనోపాధి పొందుతూ రెక్కాడితే గానీ డొక్కాడని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు చాకలి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని గోటూర్‌లో ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రజకుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రూ.250 కోట్లు మంజూరు చేశారని, వీటిద్వారా త్వరలోనే పనిముట్లను పంపిణీ చేయనున్నారని వివరించారు. 50 ఏళ్లు దాటిన వారికి ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అంబాదాస్, శ్రీనివాసులు, యాదయ్య, బాల్‌రాజ్, నర్సింహ, నారాయణ, నక్కలి నర్సిములు, లక్ష్మి, అంజనేయులు, మైత్రి నర్సిములు పాల్గొన్నారు.

వైభవంగా బసవేశ్వరస్వామి పల్లకీ ఊరేగింపు

నారాయణపేట టౌన్ : శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఆదివారం బసవేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త బుస్సయ్యస్వామి మంత్రోశ్చారణల మధ్య పల్లకీ ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. స్వామికి గంగాజలంతో రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, అష్టోత్తర బిళ్వార్చన, మహా నివేదిన, పుష్పాలంకరణ, నైవేద్యం, మహా మంగళహారతి చేపట్టారు. దేవాలయం నుంచి గాంధీనగర్‌లోని లింగయ్య దేవాలయం వరకు నందికోల సేవలతో, ఖడ్గ విన్యాసాలతో పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో బాల్‌లింగం, జయప్ప, సిద్రామప్ప, సంగు, జగదీశ్ , శివకుమార్, శరణప్ప, సిద్దు, కతలప్ప, మల్లికార్జున్ ఉన్నారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	జయ జానకీ నాయక
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	ఫిదా
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	60
పాలకూర	40	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	60
వంకాయ	50	చౌళకాయ	40

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,300

ధన్వాడ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9000101469
ఎంపీడీఓ	8008901054
ఈఓపీఆర్డీ	8008366944
ఈజీఎస్ ఏపీఓ	7095503884
పంచాయతీ రాజ్ ఏఈ	9441278959
పశు వైద్యఅధికారి	9676135476
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660182
ట్రాన్స్‌కో ఏఈ	9440813466
ఎంఈఓ	9885583716
ఏపీఎం	8790990519
వైద్యఅధికారి	9966699774

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

సంప్రదాయబద్ధంగా గణేష్ ఉత్సవాలు

జడ్చర్లఅర్బన్: గణేష్ ఉత్సవాలను పట్టణంలోని వినాయక మండపాల వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని పలు మండపాల వద్ద అన్నదానం కార్యక్రమాలను చేపట్టారు. విద్యానగర్ కాలనీలో భగవద్గీత పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పట్టణంలోని చైతన్య నగర్, శ్రీరాం నగర్ కాలనీలలో వినాయకుడికి పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.


జడ్చర్లలోని నటరాజ్‌స్ట్రీట్‌లో గోల్డెన్‌యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలతో ప్రతిష్ఠించిన వినాయకుడు


జడ్చర్లలోని బాబీస్ట్రీట్‌లో లాల్‌బాగ్ గణపతిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు


జడ్చర్లలోని గౌరీశంకర్‌కాలనీలో గౌరీశంకర్‌యూత్ ఆధ్వర్యంలో పూజలు అందుకుంటున్న వినాయకుడు


బాలానగర్‌లో శిథిలావస్థలో ఉన్న కోటగోడ బురుజు

శిథిలావస్థలో కోటగోడ బురుజు ద్వారం

పొంచి ఉన్న ప్రమాదం
కూల్చివేయాలని స్థానికుల సూచన

బాలానగర్: మండల కేంద్రంలో సుమారు 300ల సంవత్సరాల నాటి కోటబురుజు ద్వారం శిథిలావస్థకు చేరుకుంది. గండుసున్నం, బండరాళ్లతో బలంగా నిర్మించిన ఈ ద్వారం గత కాలానికి ప్రతిబింబంగా నిలుస్తోంది. స్థానికులు ఈ కోటగోడ ద్వారం గుండా ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. బురుజు పైభాగాన్ని స్థానికులెవరూ పరిశీలించడం లేదు. కోట ద్వారాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఎప్పుడు ఏ క్షణంలో బండరాళ్లు ఊడి ప్రజల నెత్తిన పడి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్న విషయం లేకపోలేదు. పుర ప్రముఖులు, అధికారులు కోటగోడ బురుజును పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే కూల్చివేయాలని పలువురు సూచిస్తున్నారు. లేకపోతే ఎప్పుడో ఒకప్పుడు ఈ బురుజు గోడ కూలి ప్రాణనష్టం జరిగే అవకాశముందని వారు పేర్కొంటున్నారు.

• ఇంటర్వ్యూ

నవాబ్‌పేట అభివృద్ధికి కృషి

• ఎంపీటీసీ సభ్యురాలు మల్లీశ్వరి లక్ష్మణ్



నవాబ్‌పేట : మండల కేంద్రమైన నవాబ్‌పేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీటీసీ సభ్యురాలు మల్లీశ్వరి లక్ష్మణ్ ఆదివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మీరు ఎంపీటీసీగా గెలిచాక ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారు.?

మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. గ్రామంలోని అన్ని ప్రధాన రహదారులను మంత్రి లక్ష్మారెడ్డి చొరవతో సీసీ రోడ్లుగా మార్చాం. ఇంకా రహదారులను మరమ్మతు చేయాల్సి ఉంది.

గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉంది కదా.?

తాగునీటి కొరత ఉంది. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. ఎంపీటీసీ, మంత్రి నిధుల ద్వారా బోర్లు వేయించేందుకు కృషి చేస్తున్నాం.

భవిష్యత్‌లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.?

గ్రామంలో తాగునీటి వసతి కల్పించడంతో పాటు, అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్, పింఛన్లు అందేలా కృషి చేస్తాం.

హరితహారంలో భాగంగా మొక్కలు నాటుతున్నారా.?

ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటించాం. వర్షాలు కురవకపోవడంతో మొక్కలు నాటడం ఆలస్యం జరిగింది. త్వరలో మొక్కలు నాటడం వేగవంతం చేస్తాం.


జడ్చర్ల మండలం నాగసాలలో బలరాముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బీకేఎస్ నాయకులు

ఘనంగా బలరామ జయంతి

జడ్చర్లఅర్బన్: బలరామ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని నాగసాల గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర నాయకుడు కరకలకృష్ణారెడ్డి మాట్లాడుతూ బలరామ జయంతిని ప్రభుత్వం రైతు దినోత్సవంగా నిర్వహించాలని, 60సంవత్సరాలుపైబడిన వ్యవసాయ వృద్ధులకు నెలకు రూ.2వేల పింఛన్ ఇవ్వాలని, ఎండిపోతున్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు జంగయ్య, సురేందర్, గోవర్ధన్‌యాదవ్, నరేందర్‌యాదవ్, నరసింహయాదవ్, విజేందర్‌రెడ్డి, రాంరెడ్డి, యాదయ్యగౌడ్, లక్ష్మయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి పౌరుడు సేవాభావం కలిగి ఉండాలి'

బాలానగర్: సమాజంలోని ప్రతి పౌరుడు సేవాభావం కలిగి ఉండాలని ఎంపీపీ భాగ్యమ్మ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఆమె మహిళా సంఘాల సభ్యులకు రూ.5 వేల విలువ కలిగిన సీలింగ్‌ఫ్యాన్లు, కార్పెట్లు పంపిణీ చేశారు. సమాజంలోని సంపన్నులందరు తమ సంపాదనలో కొంత భాగాన్ని దాతృత్వ కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా యువత ఉపాధ్యక్షుడు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, గంగయ్య, గోకుల్ నర్సింహులు, సుధాకర్, కిరణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.


కావేరమ్మపేటలో బోనాలను తీసుకెళ్తున్న మహిళలు

ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

జడ్చర్లఅర్బన్: జడ్చర్ల గ్రామ పంచాయతీలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న బంగారుమైసమ్మ దేవత బోనాల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కావేరమ్మపేట గ్రామం నుంచి మహిళలు నెత్తిన బోనాలతో భారీ ఊరేగింపుగా దేవాలయం వరకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బంగారుమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు గోనెలనరేందర్, శ్రీధర్, బుచ్చయ్య, యాదయ్య, సర్పంచ్ బుక్కవెంకటేశ్, రామకృష్ణ, జంగయ్య, నాగరాజు, శివ, యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ఎంఎం జాతీయ సమావేశాలకు బయలుదేరిన నాయకులు

జడ్చర్లఅర్బన్: దళితశోషణ్ ముక్తిమంచ్ జాతీయ సమావేశాలకు ఆదివారం జడ్చర్ల నుంచి కేవీపీఎస్ నాయకులు బయలుదేరారు. హైదరాబాద్‌లోని ఎస్వీకేలో 'రాజ్యాంగం-సామాజిక న్యాయం' అనే అంశంపై నిర్వహించే సెమినార్‌కు నాయకులు జగన్, శంకర్, నాగరాజు, గద్దశ్రీను, శ్యాంసుందర్, శ్రీను, నరేశ్ తదితరులు రాజధానికి బయలుదేరి వెళ్లారు.


డీఎస్ఎంఎం జాతీయ సమావేశాలకు బయలుదేరుతున్న కేవీపీఎస్ నాయకులు

యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

మిడ్జిల్: మండలంలోని చిల్వేర్ గ్రామ యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో యువకులు వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. గ్రామానికి చెందిన పటేల్ సునిల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సురేందర్‌గౌడ్ అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరు సమాజసేవను అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సురేందర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో యువకులు అశోక్, జగదీష్, శాంతప్ప, వీరేష్, రాజా, చంద్రకాంత్, జోసఫ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్ట్‌ల ప్రదానం

జడ్చర్ల: న్యూమాంక్స్ కుంగ్‌ఫూ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే, కుంగ్‌ఫూ అంశాలలో సర్టిఫికెట్ అవార్డింగ్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హఫీజ్, తాజొద్దీన్, తరుణ్, శ్రీకాంత్, ఉస్మాన్, చెన్నయ్య, ఖాజమైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ

జడ్చర్ల: రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొంగళినాగరాజును ఆదివారం టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పరామర్శించారు. జడ్చర్ల మండలం బురెడ్డిపల్లి సమీపంలో శనివారం ద్విచక్ర వాహనంపై నాగరాజుతో పాటు, భాస్కర్‌లు జడ్చర్ల వైపు వస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయి. వీరిని ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. పరామర్శించిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు కరాటేశ్రీను, వెంకటరమణ, శ్రీను, ఆంజనేయులు, వెంకటయ్య, వెంకటేశ్, చెర్లపల్లిశ్రీను తదితరులున్నారు.

బీజేపీ దళితమోర్చ మండల కమిటీ ఎన్నిక

రాజాపూర్: మండల కేంద్రంలో బీజేపీ దళితమోర్చ మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బంద్ర వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, పల్లె నర్సింహులు, కార్యదర్శులుగా ఏ.నర్సింహులు, ఎండ్ల నర్సింహులు, లింగం, జగన్ , రాములు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎన్ ఎస్.బాబు, పల్లె శేఖర్, డబ్ల్యు.నర్సింహులు, మండల అధ్యక్షుడు అశోక్‌గుప్త, శ్రీనివాసులు, విజయ్, బీజేవైఎం అధ్యక్షుడు ఆదిత్య, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



పరిమళగిరి క్షేత్రం...
రాఘవేంద్రుడి మఠం


రాఘవేంద్రస్వామి

- ప్రతి గురువారం స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు
- దేవాలయాన్ని సందర్శించిన మంత్రాలయం పీఠాధిపతి

రాఘవేంద్రస్వామి దేవాలయం

మహబూబ్‌నగర్ టౌన్: స్థానిక పరిమళగిరిలో వెలిసిన రాఘవేంద్ర క్షేత్రం మరో మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠంలా భాసిల్లుతున్నది. 1984లో ఏర్పాటు చేసిన ఈ క్షేత్రం దినదినాభివృద్ధి చెందుతున్నది. రాఘవేంద్రస్వామిని ప్రతిష్టించిన నాటి నుంచి నేటి వరకు ప్రతి రోజు స్వామి వారి పూజలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి చెందిన పూజారులే ఈ దేవాలయంలోనూ పూజలు నిర్వహిస్తుండటం విశేషం. ఏటా దేవాలయంలో రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి గురువారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామిని దర్శనం చేసుకుంటారు. దేవాలయం నిర్మించిన తర్వాత మంత్రాలయం పీఠాధిపతిని రప్పించి ఆయనకు తులాభారం కూడా నిర్వహించారు. 33 సంవత్సరాల క్రితం గుట్టపై విశాలమైన ప్రదేశంలో ఈ మఠం నిర్మించారు. కాలక్రమేణ దేవాలయం చుట్టూ గృహాలు ఏర్పడ్డాయి.

ప్రతి రోజు పూజలు



దేవాలయంలో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నాం. ప్రతి గురువారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అర్చనలు, హారతి ఇచ్చి స్వామిని దర్శించుకుంటున్నారు. ప్రతి ఏటా ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నాం. దేవాలయం సమీపంలో నిర్మించిన మండపంలో వివాహాలు కూడా నిర్వహిస్తున్నాం. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నాం.

- గిరిరాజాస్వామి , ఆలయ పూజారి



మహబూబ్‌నగర్

తిరుమల	జయ జానకీ నాయక
బాలాజీ	అర్జున్ రెడ్డి
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	లై
శ్రీకృష్ణ	జెంటిల్‌మెన్



కూరగాయల ధరలు

టమాట	40	క్యాప్సికమ్	48
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	30	దోస	20
పచ్చిమిర్చి	32	బీర్నీస్	40
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	02

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)


ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

‘కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట’

రాజేంద్రనగర్: ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఆదివారం ఆయన ఎదిరలో రూ. 10లక్షలతో నిర్మిస్తున్న యాదవ కమ్యూనిటిహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు.

● ఎమ్మెల్యే సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు టీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, వైస్‌చైర్మెన్ కె.రాములు, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, కొరమోని వెంకటయ్య, సీ.రాజేశ్వర్, శివశంకర్, అమరేందర్‌రాజు, ప్రతాప్‌రెడ్డి, వెంకటయ్య, పురుషోత్తం తదితరులున్నారు.

● అనారోగ్యంచే చికిత్స పొందుతున్న ప్రవీన్ కుమార్ అనే వ్యక్తి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ. లక్ష ఎల్‌ఓసీని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. అదే విధంగా ఆసియాబేగం కుటుంబ సభ్యులకు రూ. 1.50 చెక్కును అందజేశారు.

అంధుల పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని అంధుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆదివారం జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గుబ్బ దశరథం, శశిరేఖ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్ నటరాజ్, పాఠశాల హెచ్ ఎం రాములుగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

‘సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే’

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ బీటీఏ జిల్లా అధ్యక్షుడు ఏ.సుదర్శన్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న చేపట్టే సామూహిక సెలవుకు టీఎస్ బీటీఏ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు.

● సీపీఎస్ అంతం జాక్టో పంతమని కమిటీ నాయకులు వెల్లడించారు. జాక్టో ఆధ్వర్యంలో ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పూజలందుకుంటున్న గణనాథుడు


గణనాథుడి పూజలో ఎంపీ జితేందర్‌రెడ్డి, తదితరులు


ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్: అశేష భక్తజనంచే గణనాథులు పూజలందుకుంటున్నారు. మూడవ రోజు పట్టణంలో పలు ప్రాంతాలలో గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు కార్యక్రమాలు నిర్వహించారు. షాషాబ్‌గుట్టలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, రాజేంద్రనగర్‌లో ఎంపీ జితేందర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. స్వామికి హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో అన్నదానం చేశారు.

● రాజేంద్రనగర్ కాలనీలో విఘ్నేశ్వర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, అధ్యక్షుడు మద్దియాదిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్ పూజలు చేశారు. సుద్దాల కాళిదాసు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో విఘ్నేశ్వర యువజన సంఘం అధ్యక్షులు పిన్నం వినయ్ కుమార్, ధర్మ పరిషత కార్యదర్శి గంగాపురం రామకృష్ణశర్మ, లక్ష్మారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

● పద్మావతికాలనీలో ఎస్‌బీఐ వెనుక మారుతి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి కౌన్సిలర్ కట్ట రవికిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొనగా, కౌన్సిలర్ కట్ట రవి కిషన్ సన్మానించారు. సంఘం సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

● పాల్‌సాబ్‌గుట్టలో చైతన్య యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఆదివారం భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు జి.పాండురంగం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో త్యాగరాజ స్వామి కళా సమితి అధ్యక్షుడు అశ్విని చంద్ర శేఖర్, ఎన్ .రవికుమార్, పీయూ నాన్ టీచింగ్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షుడు రాంమోహన్ జీ, మగిపాల రామకృష్ణయ్యపాల్గొన్నారు.


వినాయక పూజల్లో పాల్గొన్న విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ, ఏడీఈ


పూజలో పాల్గొన్న ఎర్రశేఖర్, కౌన్సిలర్


పూజలు చేస్తున్న కౌన్సిలర్, భక్తులు


రవీంద్రనగర్.. గణపతిహోమంలో పాల్గొన్న శ్రావణ్ కుమార్ దంపతులు


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414



మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

కొనసాగుతున్న తనిఖీలు

భూత్పూర్: గోవులను తరలిస్తారని, ముందు జాగ్రత్తగా జిల్లా పోలీస్‌శాఖ ఆదేశం మేరకు రహదారుల వద్ద పోలీసులు ఈ నెల 22 నుంచి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా భూత్పూర్ పోలీసులు మండలంలోని అమిస్తాపూర్ గ్రామ శివారులో సాయిబాబా గుడి దగ్గర ఏర్పాటు చేసిన తాత్కాలిక చెక్‌పోస్టు వద్ద ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు పోలీస్ సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీ బృందంలో హెడ్ కానిస్టేబుల్ రాంచంద్రయ్య పోలీసులు చెన్నారెడ్డి, ప్రదీప్, జయరాం, పర్వతాలు ఉన్నారు.

నేడు కర్వెనకు రానున్న నాగం జనార్దన్X రెడ్డి

భూత్పూర్: కర్వెన గ్రామ శివారులో నిర్మాణం అవుతున్న పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించడానికి నేడు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్X రెడ్డి రానున్నట్లు ఆ పార్టీ కిసాన్X మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదర్శన్X రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఇన్X చార్జి రవీందర్‌రెడ్డి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. దాదాపు 300ల మందితో నాగం జనార్దన్X రెడ్డి పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనితీరును పరిశీలించడానికి రానున్నట్లు వారు పేర్కొన్నారు.

రైతులపై వివక్ష తగదు

● మాజీ ఎమ్మెల్యేలు సీతమ్మ, దయాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి

దేవరకద్ర: పాలమూరు జిల్లా రైతాంగంపై ప్రభుత్వం వివక్ష చూపడంతో రైతులు సాగు చేసిన పంట పొలాలు కళ్లముందు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని మాజీ ఎమ్మెల్యేలు సీతమ్మ, దయాకర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో 20 అడుగుల నీరు ఉన్నా విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. నా హయాంలో 9 ఫీట్లు నీరు ఉన్నా నీటిని విడుదల చేశామని గుర్తు చేశారు. నీటిని విడుదల చేయకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోయి రైతులు వలస వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. మూడేళ్ళు గడుస్తున్నా కాలువలకు మరమ్మతులు చేయడం లేదన్నారు. కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గంలోని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆది హన్మంతురెడ్డి, ఎక్బాల్ పాషా, గోవర్దన్X రెడ్డి, మోహన్X రెడ్డి, రంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

బీటీరోడ్డు వేయాలని గ్రామస్థుల నిరసన



వరినాట్లు వేస్తూ నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

దేవరకద్ర: మండల పరిధిలోని రేకులంపల్లి గ్రామానికి ఉన్న రోడ్డుకు బీటీ రోడ్డు వేయాలని గ్రామస్థులు ఆదివారం రోడ్లపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి మట్టి రోడ్డు ఉండడంతో వర్షం వచ్చినప్పుడు ఆ రోడ్డు బురదమయంగా మారుతుందని దీంతో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. రోడ్డు కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా మారిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు మా గ్రామాన్ని ఎమ్మెల్యే ఒక్క రోజు కూడా కన్నెత్తి చూడలేదని తెలిపారు. అదే విధంగా బీటీ రోడ్డు లేక పోవడంతో గ్రామానికి బస్సు కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మా గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామానికి బీటీరోడ్డు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు, కృష్ణయ్య, బాలరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపయ్య పూజలు



ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో పూజలు చేస్తున్న భక్తులు

వాడవాడలా ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు మూడు రోజులుగా భక్తులు అత్యంత భక్తిశ్ర ద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు.

భూత్పూర్: మండలంలోని అన్ని గ్రామాలలో మూడవ రోజు వినాయకునికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండపాల వద్ద ఉదయం, సాయంత్రం యువకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు సాయంకాలం భజనలు, కోలాటాలు ఆడారు. నిమజ్జనాలకు 5, 9, 11, 21 తేదీల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిం చడానికి మండప నిర్వాహకులు సన్నద్ధమవుతున్నారు. గ్రామాలల్లో ఎక్కడ చూసినా మైకుల మోతలు, భజన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో మండపాల వద్ద కళకళలాడుతున్నాయి.

వాడవాడలో కొలువుదీరిన గణనాథుడు

దేవరకద్ర: మండలంలోని వినాయక మండపాల దగ్గర గణనాథులు కొలువు దీరడంతో ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపం వద్ద ఆర్యవైశ్యులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నయ్యశెట్టి, దోమ హరికాంత్X , కిషోర్, నరేష్‌కుమార్, ప్రదీప్, ఆంజనేయులు, శ్రీనివాసులు, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరుపుకోవాలి: ఎస్సై

భూత్పూర్/ దేవరకద్ర: వినాయక నిమజ్జనాలు భక్తులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భూత్పూర్, దేవరకద్ర ఎస్సైలు శ్రీనివాసులు ఎస్సై అశోక్‌కుమార్ ప్రజలకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని కొన్ని వినాయక మండపాలను సందర్శించి భక్తులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలోని అమిస్తాపూర్‌లోని వినాయక మండపాలను ఆయన పరిశీలించారు. ఆయన మా ట్లాడుతూ నిమమజ్జనాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా అందరు కలిసికట్టుగా వినాయక జరుపుకోవాలని వారు సూచించారు. ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్X జెట్టి నర్సింహ్మారెడ్డి, శ్రీకాంత్X యాదవ్, మండపాల యజమానులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం

● బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, రవీంద్రనాథరెడ్డి

చిన్నచింతకుంట: 2019 ఎన్నికల్లో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, డాక్టర్ రావుల రవీంద్రనాథ్‌రెడ్డిలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని తిర్మాలాపూర్ గ్రామంలో అక్కలసుదర్శన్X గౌడు అధ్యక్షతన బీజేపీ మండల పధాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబరు 17 తరువాత కేసీఆర్ ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందని, రజకార్లకు పట్టిన గతే ప్రభుత్వానికి పడుతుందని ఆరోపించారు. ఎంతోమంది ప్రాణత్యాగాలతోనే రాష్ట్రం ఏర్పడిందని దీన్ని సీఎం కేసీఆర్ మరిచిపోయాడని ఎద్దేవా చేసారు. తెలంగాణ వస్తే ఆర్‌డీఎస్ వద్ద కుర్చీవేసుకుని కూర్చుంటానని చెప్పిన కేసీఆర్ మూడేళ్ళు గడిచినా, ఇంకా ఖుర్చీ కన్పించలేదా అంటూ ఎద్దేవా చేసారు. పాలమూరు జిల్లాలోనే సీసీకుంట మండలంలో పార్టీ బలంగా ఉందని, ఇదే సూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ మోర్చాలకు చెందిన నాయకులు ఆచారి, రవీంద్రనాథ్‌రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్X మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్X రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి రవీందర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నంబిరాజు, కిసాన్X మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్వరమేష్, నాయకులు దశరత్X , గుబ్బశ్రీను, వినయ్‌కుమార్, ఎంపీటీసీ సంధ్యారాణి, సర్పంచ్X సంధ్య, పార్టీల మోర్చాల అధ్యక్షుడు రేణుక, నబి, జలీల్, శ్రీకృష్ణా, నరేందర్జీ, దుర్గా, రామకృష్ణ, వడ్డెమహేందర్, తెలుగు బాలచందర్, శ్రీనివాసులు, పుట్టాఅంజన్న, నర్సింహ, చంద్రుడు, రేవల్లి అంజన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రావుల రవీంద్రనాథరెడ్డి

విమోచనాదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా విమోచనాదినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ఎందుకు నిర్వహించడంలేదరని తల్లోజు ఆచారి తీవ్ర స్థాయిలో ధ్వజయెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా విమోచనకోసం ఎంతో మంది తమ ప్రాణాలను త్యాగం చేసారని, అందులో చిన్న చింతకుంట మండలంలోని అప్పంపల్లి గ్రామంలో నిజాం తూటాలకు 11 మంది ప్రాణాలొదిలారని గుర్తుచేశారు. నీవు నిజాం వారసుడివా అంటూ సీఎం కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణ విమోచనాదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవటాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నేతృత్వంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆత్మగౌరవయాత్రకు శ్రీకారం చుట్టినట్లు ఆచారి ప్రకటించారు. ఈ యాత్రలో కేంద్రమంత్రులు, బీజేపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరుకానున్నరని తెలిపారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి
కూలీ పనులు కల్పిస్తాం

దేవరకద్ర: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి కూడా ఉపాధిహామి పథకంలో కూలీ పనులను కల్పిస్తామని ఎంపీపీ ఈవీగోపాల్, మార్కెట్‌చైర్మెన్X జెట్టి నర్సింహరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని లక్ష్మిపల్లి గ్రామంలో ఉపాధి కూలీ పని చేసే కూలీలకు కొత్త జాబ్‌కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్X యాదవ్, సర్పంచు విశ్వేశ్వరయ్యచారి, మండల నాయకులు కర్ణంరాజు, భాస్కర్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, దొబ్బలి ఆంజనేయులు, అంజన్X కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సియోను చర్చిలో
స్త్రీల ప్రత్యేక ఆరాధన

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని ఎంబీ సియోను చర్చీలో ఆదివారం స్త్రీల ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సీ రాజేశ్వర్‌రావు, జీహెచ్X ఎంసీ కార్పొరేటర్ విద్యాస్రవంతిలు ముఖ్య అథితులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చర్చీ పీల్డ్ సెక్రటరీ జీజీపాలు, సంఘ పాస్టర్ ఐజక్, ప్రకాశం, యోనా, సామేలు, సుదర్శన్X , ఆనంద్, ఎల్ఎం రాజు, జక్కరయ్య, మోష, జయమ్మ, ఆశీర్వాధం,సమాధానమ్మతదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

దేవరకద్ర: మండల కేంద్రంలో ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ చెన్న కిష్టన్న ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోని ప్రజల తమకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇట్టి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : లై

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	30	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	40	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

ఆంజనేయస్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు

మక్తల్: స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో బెంగుళూర్ హైకోర్టు జడ్జి విజయ్‌కుమార్ దంపతులు ఆంజనేయ స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త భీమాచారి వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వినాయకుడిని దర్శించుకున్న బీజేపీ నాయకులు

మాగనూర్: స్థానిక కాళమ్మదేవి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని బీజేపీ మండల అధ్యక్షుడు జయానంద్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పల్లె మారెప్పలు ఆదివారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట నాయకులు అశోక్‌గౌడ్, రాధారమేష్‌గౌడ్, కృష్ణయ్య తదితరులున్నారు.

ఎస్సై పూజలు

ఊట్కూర్: స్థానిక పాతపేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి ఆదివారం స్థానిక ఎస్సై విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాతపేట వాసులు మోగ్దూంరాము, అశోక్, రమేష్, సురేష్, సుభాష్, శంకర్, మహిళలు పాల్గొన్నారు.

ఖిలాఫత్ దివస్ పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ఊట్కూర్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, 2004 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులు వచ్చేనెల 1న చేపట్టిన ఖిలాఫత్ దివస్‌కు సంబంధించి వాల్‌పోస్టర్‌ను స్థానిక నాయకులు ఆదివారం విడుదల చేశారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవు ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు గోవర్దన్, రాజేష్ ఖన్నా, పీఆర్టీయూ నాయకులు లక్ష్మారెడ్డి, గోపాల్‌గౌడ్, తపస్ నాయకుడు నర్సింహా, యూటీఎఫ్ నాయకుడు రవి, ఉపాధ్యాయులు స్పందన, పారిజాత, ఉద్యోగులు అవినాష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'జాతీయ రోడ్డుపై ఉన్న నీటిని తొలగించండి'



రోడ్డుకు ఇరువైపుల ఉన్న మురుగునీరు

మాగనూర్: జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న మురుగు నీటిని తొలగించాలని బీజేపీ మండల నాయకులు మారెప్ప, అశోక్‌గౌడ్‌లు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కొద్దిపాటి వర్షం వస్తే రోడ్డుకు ఇరువైపులా నీరునిలిచి వచ్చిపోయే వాహనాలతో పాటు, పాదచారులకు ఇబ్బంది కల్గుతోందన్నారు. ఈ రహదారి వెంట వందలాది భారీ వాహనాలు తిరుగుతుంటాయని, సంబంధిత ఆర్ అండ్‌బీ అధికారులు రోడ్డుకిరువైపుల ఉన్నా మురుగునీరు తొలగించాలని, లేకపోతే ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

- శివార్లలోని నాలుగు చెరువుల్లో పెరిగిన నీటిమట్టం
- రికార్డు స్థాయిలో వరిసాగు
- కేఎస్పీ ఎత్తిపోతల కాల్వతో నిండిన గ్రామ కుంటాలు



నీటి కళకళలాడుతున్న లంకాల చెరువు



లంకాల చెరువు కింద సాగైన వరిపంట

లంకాలలో నీటి కళకళ





లంకాల చెరువు నిండడంతో బోర్లలో పెరిగిన నీటి మట్టం

నర్వ: ఈ ఏడాది ఖరీఫ్ సాగులో మండలంలోని లంకాల గ్రామ శివారు ఆయకట్టు 5,240 ఎకరాలకు గాను 1150 ఎకరాల్లో మాగాణి, మెట్ట పొలాల్లో వరి సాగుచేసి ముందు వరుసలో ఉందని గ్రామ సర్పంచ్ మండ్ల చిన్నయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్‌లు తెలిపారు. గతేడాది నుంచి కోయిల్‌సాగర్ ఎత్తిపోతల కాల్వ నీటితో లంకాల శివారులోని నాల్గు చెరువులు నిండడంతో పాటు, పరిసర ప్రాంతాల్లోని బోర్లలో నీటిమట్టం పెరిగింది. దీంతో ఆయకట్టు రైతులు మరీ అప్పులుచేసి చెరువులు, బోర్ల కింద వరిని సాగు చేశారు. ఊరచెరువు పెద్దచెరువు కింద 280 ఎకరాలు, రెడ్డికుంట చెరువు కింద 87ఎకరాలు, లక్కుంట చెరువు కింద 92 ఎకరాలు ఇలా మొత్తం దాదాపు 600ఎకరాల్లో వరిని సాగు చేసినట్లు ఆ గ్రామ రైతులు తెలిపారు.

కొన్ని గ్రామాల్లో వెలవెల..

భీమా కాల్వ నుంచి భూత్పూర్ రిజర్వాయర్ కాల్వ వరకు నీరు విడుదల చేయకపోవడంతో ఆయా కాల్వల కింద ఉన్న గ్రామాలైన నర్వ, పాతర్‌చేడ్, రాయ్‌కోడ్, రాజుపల్లే, పెద్దకడ్మూర్, నాగల్‌కడ్మూర్, యాంకే, కల్వాల్, సీపురం, జక్కన్నపల్లి, కొత్తపల్లి గ్రామాల శివారుల్లోని చెరువులు నీరులేక వెలవెలబోతున్నాయి. ఆయా గ్రామాల్లోని రైతులు కేవలం బోర్ల కింద మాత్రమే వరిని సాగు చేశారు. ప్రస్తుతం కాల్వ ద్వారా నీరు ఎప్పుడు వస్తుందా అని వారు ఎదురుచూస్తున్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు

- టీఆర్ఎస్ నాయకుల ధ్వజం

మక్తల్: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు కావలి నరహరి, రవిశంకర్‌రెడ్డిలు ధ్వజమెత్తారు. ఆదివారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 26న మక్తల్‌లో బీజేపీ నాయకుల ధర్నాలో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కష్టపడి పని చేస్తున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న భీమా, సంగంబండ ఎత్తిపోతల పథకాలను పూర్తిచేసి నియోజకవర్గంలో దాదాపు 40 చెరువులను నింపి 30వేల ఎకరాలకు సాగు నీటిని అందించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. మాగనూర్ మండలంలో సంగంబండ రిజర్వాయర్ ఎడమకాల్వ పనులు పూర్తయ్యాయని, అవి బీజేపీ నాయకులకు కన్పించడం లేదా అని వారు ప్రశ్నించారు. కళ్లులేని కబోదులుగా అభివృద్ధి జరుగుతున్నా జరగలేదని ఆ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేయడం శోచనీయమన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు రహీంపటేల్, సూర్యప్రకాష్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : లై
కోస్గి
శ్రీలక్ష్మి : లై

పెద్దపొర్లలో కబడ్డీ పోటీలు ప్రారంభం



కబడ్డీ ఆడుతున్న నాయకులు

ఊట్కూర్: మండలంలోని పెద్దపొర్లలో ఆదివారం వినాయకచవితి సందర్భంగా తాలుకాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మక్తల్, ఊట్కూర్ జడ్పీటీసీ సభ్యులు శ్రీహరి, సూర్యప్రకాష్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవరిమల్లప్ప, రాజుల ఆశిరెడ్డిలు పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. అనంతరం మాదాసీ కుర్వ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు ఆశప్ప తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీటీసీ బాలమ్మ, కుర్వ సంఘం నాయకులు శివప్ప, జుబెరప్ప, సాలేకిష్టప్ప, గ్రామస్థులు సాయిలు, కాశీ తదితరులు పాల్గొన్నారు.

'డిగ్రీ కళాశాలలో ఫీజులను రద్దు చేయాలి'

మక్తల్: స్థానిక స్కాలర్స్ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పెంచిన ఫీజులను వెంటనే రద్దు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం డిగ్రీ కళాశాలల్లో ఫీజులను పెద్దఎత్తున పెంచిందన్నారు. మున్సిపాలిటీల్లో రూ.7,500, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల నుంచి రూ.5వేలు వసూలు చేస్తున్నారని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఆరోపించారు. సీఎం కేసీఆర్ కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని మరోవైపు డిగ్రీ కళాశాలలో ఫీజులు పెంచడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్టూ జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీలో ఆన్ లైన్ ప్రవేశాలతో కేవలం 70శాతం మంది అడ్మిషన్లు తీసుకున్నారని ఇంకా 25శాతం విద్యార్థులు సీట్లు రాక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. సీట్లు రాని విద్యార్థులకు ప్రభుత్వం కళాశాలల్లో చదివేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు వినోద్, అరుణ, తిమ్మేష్, ఏకేకేఎంఎస్, కేవీన్ పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

తహసీల్‌లో చెక్కుల పంపిణీ

కృష్ణ: దేవరకద్ర నుంచి కృష్ణ రైల్వేలైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో పాటు, కళ్యాణ లక్ష్మీ పథకం లబ్ధిదారులకు సోమవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి చేతులమీదుగా చెక్కుల పంపిణీ జరుగుతుందని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహిపాల్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శివప్పలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా

మాగనూర్: దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు జయానంద్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నాకు ముఖ్య అతిథిలుగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, నింగిరెడ్డి, అమర్‌కుమార్‌దీక్షిత్ తదితరులు హాజరౌతారని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

మక్తల్: నీళ్లు, నిర్వాసితుల కోసం టీజేఏసీ జిల్లా కమిటీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ధర్నా నిర్వహించనున్నట్లు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు దత్తాత్రేయ, ప్రజా సంఘాల నాయకులు చంద్రశేఖర్, వెంకటేష్, పోలప్ప, మల్లేష్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నాకు రైతులు, ముంపు గ్రామ నిర్వాసితులు పాల్గొని, జయప్రదం చేయాలని వారు కోరారు.

రేపు మక్తల్‌లో 2కే రన్

మక్తల్: జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 2కే రన్ నిర్వహించనున్నట్లు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

తెలంగాణ జేఏసీ ధర్నాకు టీడీపీ మద్దతు

మహబూబ్‌నగర్ టౌన్: నీళ్ల కోసం నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ జాయింట్‌యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న ధర్నాకు టీడీపీ మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జేఏసీ చేపట్టి ధర్నాకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బీజేపీ సభ్యత్వం తీసుకున్న పేరి వెంకట్‌రెడ్డి



పార్టీ అధ్యక్షురాలి నుంచి సభ్యత్వం తీసుకుంటున్న పేరి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి బీజేపీలో చేరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి సమక్షంలో పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పేరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంయాదవ్ సమక్షంలో తన అనుచరులతో కలిసి చేరానన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాగురావు నామోజీ, సంపర్క్ అభియాన్ రాష్ట్ర చైర్మన్ కొండన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నింగిరెడ్డి, పడాకుల బాలరాజు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవి.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచె శ్రీనివాస్, జిల్లా ప్రచారక్ ప్రభాకర్, మీడియా సెల్ కార్యదర్శి అనంత్ రెడ్డి తదితరులున్నారు.

కష్టాలే.. నిలబెట్టాయి

- బ్యూటీషియన్ గా రాణిస్తున్న రాజేశ్వరి
- ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటే లక్ష్యం

బండమీదిపల్లి, (వీరన్నపేట): ఇల్లు గడవని పరిస్థితుల్లో తాను సంపాదించాలనే ఆలోచన చేసింది. అందులోనూ ఒకరి కింద పని కాకుండా స్వయంగా ఎదగాలని ఆ తరుణంలో భర్త సలహామేరకు ఫెబ్రవరిలో 2007 లో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందింది బండమీదిపల్లి ఏ. రాజేశ్వరి. అనంతరం స్పిట్ ట్రాక్ అనే సంస్థ వారు బ్యూటీషియన్ సర్టిఫికెట్ కోర్సు కోసం వనపర్తిలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. కొన్ని నెలల్లోనే ఓ షాపును కొనుగోలు చేసి సొంతంగా ఏడాది పాటు నడిపింది. ఆ తర్వాత తన భర్తకు ఉద్యోగం మహబూబ్‌నగర్‌కు బదిలీ కావడంతో స్వగృహమైన బండమీదిపల్లిలో 2009లో ఇంట్లోనే ఏ సాఫ్ట్ లేడి బ్యూటి పార్లర్‌ను ఏర్పాటు చేసింది. అవకాశం వస్తే బ్యూటిపార్లర్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఓ పదిమందికి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఎవరి అండదండలు లేకుండా తానే ఇంట్లోనే బ్యూటిపార్లలో నెలకు రూ.పదివేలు సంపాదిస్తోంది. పెళ్ళిళ్లకు, పుట్టిన రోజు శుభకార్యాలకు ఆర్డర్‌పై వెళ్తే వారు వేసుకునే మేకప్‌ను బట్టి రూ. 2000 నుంచి 10,000ల వరకు ఇస్తారని రాజేశ్వరి అంటున్నారు. ఇంట్లోను మేకప్‌కు రెండువేలు తీసుకుంటానంటున్నారు.ఫేష్‌వాష్, ఫేషియల్‌కు రూ.100నుంచి 2000ల వరకు సంపాదిస్తానంటున్నారు.

● ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలనదే లక్ష్యం

ప్రభుత్వం సహకారం అందిస్తే పట్టణం బ్యూటిపార్లర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలనేదే నా లక్ష్యం. నాలాగే ఇబ్బందుల్లో ఉన్న ఓ పది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి చూపాలని అనుకుంటున్నాను. ఎవరైనా బ్యూటీషియన్ శిక్షణ పొందాలనే ఆసక్తి గల వారు తనను సంప్రదిస్తే శిక్షణ ఇస్తానంటున్నారు.

- రాజేశ్వరి, ఏ-సాఫ్ట్‌లేడి బ్యూటిపార్లర్ నిర్వాహకురాలు



యువతికి మేకప్ చేస్తున్న రాజేశ్వరి

ఈ ఏడాది నుంచే

సెమిస్టర్ పద్ధతిన పరీక్షలు

- స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మంజుల



సమావేశంలో మాట్లాడుతున్న మంజుల

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ ఏడాది నుంచి సెమిస్టర్ విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మంజుల తెలిపారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎన్‌టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీసెంటర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టడీ సెంటర్ ద్వారా వివిధ కోర్సులు అందిస్తున్నామని తెలిపారు. 2017 - 18 విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధానం అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. డిగ్రీ కోర్సులో చేరే అభ్యర్థులు చాయిస్ బెస్ట్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్) సబ్జెక్టులు ఎంపిక చేసు కోవచ్చన్నారు. గతానికి భిన్నంగా మొదటి సంవత్సరంలోనే బి.ఎ, బీకాం, బీఎస్సీ కోర్సులలో సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఖైదీలకు యోగా



జైళ్లశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్‌బంక్‌లో 14 మంది ఖైదీలు పనిచేస్తుండగా వారికి యోగా నిర్వహించారు. అనారోగ్య సమస్యలు రాకుండ ఉండేందుకు జైళ్ళశాఖ ఖైదీలచే యోగా చేయించింది.

- మహబూబ్‌నగర్ క్రైం

గజవాహనంపై సత్యాత్మతీర్థస్వామి ఊరేగింపు

- అధిక సంఖ్యలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల బ్రాహ్మణులు
- ఆకట్టుకున్న మహిళల నృత్యం, కోలాటం
- ఆసక్తిగా తిలకించిన పట్టణ ప్రజలు



గజవాహనంపై స్వామీజీ



కోలాటం ఆడుతున్న మహిళలు

మహబూబ్‌నగర్ టౌన్: చతుర్మాస దీక్షలో భాగంగా ఆదివారం స్థానిక పారిశ్రామిక వాడలోని సత్యనారాయణ స్వామి దేవాలయం నుంచి ఉత్తరాధి పీఠాధిపతి సత్యాత్మతీర్థ పాదుల స్వామిని గజవాహనంపై ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో అనంతలక్ష్మి గార్డెన్ వరకు ఊరేగింపు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన బ్రాహ్మణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ప్రత్యేక అలంకరణలో నృత్యం, కోలాటాలు ఆడారు. పట్టణంలో ఐరావతంపై ఊరేగింపు నిర్వహించడం కొత్త కావడంతో పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించారు.



ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు



రక్తదానం చేస్తున్న యువకులు

'దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది'

భగీరథకాలనీ: అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని 14వ వార్డు కౌన్సిలర్ పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం వార్డులోని శివశక్తినగర్‌లోని శివగణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దానం శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలలో భాగంగా సంఘం యువకులు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సతీష్‌యాదవ్, సభ్యులు కేశవులు, ఆంజనేయులు, భరత్ , విష్ణుపాల్గొన్నారు.

భజరంగ బలి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

పాలమూరు పట్టణంలోని 14వ వార్డు మేకలబండలో భజరంగ బలి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహానికి కౌన్సిలర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వాసులు, నాయకులు, చంద్రశేఖర్, మహేష్, రాజేష్, విశాల్, ప్రమీల, వేణులత, మాతాజి, హరిత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ వినాయకా..

పర్యావరణ పరిక్షణను కాంక్షించి, ఎకో(పర్యావరణ సహిత) వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించిన వారి నుంచి 'ఆంధ్రజ్యోతి' ఆహ్వానించిన సెల్ఫీలకు మంచి స్పందన వచ్చింది. విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులతో పాటు భక్తాదులు ఉత్సాహంగా సెల్‌ఫోన్ల ద్వారా సెల్ఫీలు దిగి పంపించారు. ఎకో విగ్రహాలతో పాటు మిగతా వాటి వద్దా సెల్ఫీలకు స్టైల్ ఇచ్చారు. ఆ చిత్రాలు మీ కోసం..


విఘ్నేశ్వర్ యూత్ , సంజయ్‌నగర్ కాలనీ, రాజోల్



శేఖర్, అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్



26వ వార్డు, రాంనగర్ కాలనీ, మహబూబ్‌నగర్


అయ్యప్ప యూత్ , బోయపల్లిగేట్, మహబూబ్‌నగర్


ఫ్రెండ్స్ యూత్ , బుద్దారం గ్రామం , గోపాల్‌పేట


హౌసింగ్‌బోర్డు కాలనీ, మహబూబ్‌నగర్ జిల్లా


అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా


స్వామివివేకానంద సేవా బృందం, కల్వకుర్తి




ఎస్ఆర్ నగర్, దామరగిద్ద మండలం


మారేపు గ్రామం, బాలానగర్ మండలం


ఫ్యూచర్ హెవన్, హైస్కూల్, జమాల్‌పూర్, కోయిలకొండ మండలం


గీతా కార్మిక సంఘం, అమరచింత రాంనగర్ యూత్ ,పాలమూరు


జైనల్లీపూర్ గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లా


హన్వాడ, మహబూబ్‌నగర్


వడ్లవీధి, గద్వాల జిల్లా


హనుమాన్‌పూర్ కాలనీ, మహబూబ్‌నగర్


జోగులాంబ గద్వాల జిల్లా


నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మమ్మాయపల్లి గ్రామంలో మట్టి వినాయకుడి విగ్రహం వద్ద యువకులు


జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా


మామిడిమాడ గ్రామం, వనపర్తి జిల్లా


కన్యకాపరమేశ్వరి ఆలయం, రాజవీధి, గద్వాల జిల్లా


హౌసింగ్‌బోర్డు కాలనీ, జడ్చర్ల


వడ్లవీధి, గద్వాల జిల్లా

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3.Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔరా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :

1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▸ ....
2. వియోనిగం ▸ ....
3. భాతంసుప్ర ▸ ....
4. చాపంయతి ▸ ....

చుక్కలు కలపండి



సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా ఎ/సి - చింతల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్

జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం


కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00
6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM
PVR INORBIT MALL 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR CENTRAL MALL పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR FORUM MALL 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX GVK 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

Cinemas AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis KUKATPALLY 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis ATTAPUR 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN CINE SQUARE UPPAL 9.50,1.15,4.00,7.05,10.15,10.30
ASIAN LAKSHMI CINEPRIDE మూసాపేట్ - 2.15,6.00,9.45
ASIAN MULTIPLEX 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA MULTIPLEX 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
BVK MULTIPLEX L.B.NAGAR ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
SVC ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్ ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INDRA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎంబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారధి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి 70 ఎ/సి - మరిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45	
PVR ఎ/సి - 1.35,7.20,10.20	
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00	
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20	
PVR 10.30,2.20,4.30,7.35,10.45	
INOX ఎ/సి - 2.00,4.35,10.15	
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10	
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40	
Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40	
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20	
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00	
Cinépolis ఎ/సి - 1.30,10.20	
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20	
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00	
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15	
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20	
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50	
ASIAN - అత్తాపూర్ 1.30,10.20	
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30	
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 11.00,4.30	
ASIAN శ్రీదేవి - హన్మకొండ	
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్	
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్	
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్	

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15

గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 9.30

టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM

గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి

Cinemas AMEERPET - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్

తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్

శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్

విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం

ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ

GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మరిపెడ

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35	లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM	
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30	

MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30

SVC మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00

గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మరిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి

సాగునీటి ప్రాజెక్టులు ప్రజలకా.? కాంట్రాక్టర్లకా..?

- టీఆర్‌ఎస్‌ది బాధ్యతారహిత పాలన
- కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి

నారాయణపేట టౌన్: మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులు ప్రజల కోసమా.?, కాంట్రాక్టర్ల కోసమా..? దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం సీఎం కేసీఆర్‌కు ఉందని కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి సరాఫ్‌కృష్ణ ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని ప్రశ్నలు వేసినా తిట్టడం, దాటవేయడమే తప్పా సమాధానమిచ్చే సంప్రదాయం కేసీఆర్‌కు లేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి పథకం సాంకేతికంగా సాధ్యం కాదన్నారు. ఇది పరోక్షంగా నో అని చెప్పడమే తప్పా మరొకటి లేదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు డా.మల్లికార్జున్ , విశ్వనాథ్ కళ్యాణి, వడ్డి నారాయణ, బోయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

కనకాచారి అమరత్వ స్ఫూర్తిని కొనసాగిద్దాం

- ప్రొఫెసర్ హరగోపాల్

పాలమూరు: కనకాచారి అమరత్వం మనకందరికీ స్ఫూర్తి కావాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. భౌతికంగా ఆయనను మననుంచి దూరం చేసినా ఆయన ఆశయాల కొనసాగింపును ఆపడం రాజ్యం వల్ల కాదన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో కేకే మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు ఎం.రాఘవాచారి, కె.వామన్ కుమార్, నర్సయ్యల ఆధ్వర్యంలో కేకే స్మారక ఉపన్యాస సభ జరిగింది. దళిత విప్లవోద్యమాలకు సంబంధించి స్వానుభవాలను వివరిస్తూ విప్లవం అంటే మనమంతా మారటమని, కనకాచారి అమరత్వం స్ఫూర్తి కావాలన్నారు. చుండూరు దళితుల ప్రతిఘటన గురించి దడ్డు ప్రభాకర్ వివరించారు. నలమల నవలపై పాణి ప్రసంగిస్తూ నల్లమల విప్లవ ఉద్యమం దళితులకు, వెనుకబడిన కులాల పీడితులకు, ఇతర పేదలందరికి ప్రజాస్వామిక స్ఫూర్తినిచ్చిందన్నారు. నల్లమల విప్లవ ఉద్యమాన్ని అణిచివేసిన తర్వాత ఈ ఆరు జిల్లాల అగ్రకులాల భూస్వాములు వనరులను ప్రజలకు దక్కకుండా కొల్లగొడుతున్నారని, చెంచులను మతసాంప్రదాయాలలోకి పూజలలోకి దింపుతూ అదే అభివృద్ధి అని ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు.

పాలమూరు-రంగారెడ్డిని రెండు దశల్లో చేపట్టాలి

- ఎమ్మెల్యే డీకే అరుణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీకే అరుణ

గద్వాల: ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ఉత్తర తెలంగాణకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దక్షిణ తెలంగాణ ప్రాంతంపై వివక్ష చూపిస్తున్నారని అనే భావన ప్రజల్లో ఉందని, దీనిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పీసీసీ ఉపాధ్యక్షురాలు, ఎమ్మెల్యే డీకే.అరుణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లతో నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును గతంలో డిజైన్ చేసిన ప్రకారం రెండు దశల్లో నిర్మాణ పనులను చేపడితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని, జూరాల -1, శ్రీశైలం-2 అనే రెండు దశల కింద ఈ ప్రాజెక్టును చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివారం డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను, అన్‌గోయింగ్ ప్రాజెక్టులను ప్రభుత్వం సత్వరమే పూర్తి చేయాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును రెండుదశల్లో నిర్మించాలని తదితర డిమాండ్లతో ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కృష్ణవేణి, మాజీ మార్కెట్ చైర్మన్, గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నాగేశ్వర్

వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలి

- విదేశీ ఉత్పత్తుల దిగుమతితో తీవ్ర నష్టం
- మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్

మహబూబ్‌నగర్: విదేశాల నుంచి దేశంలోకి అవసరంలేని ఉత్పత్తులనన్నింటిని దిగుమతి చేస్తూ ఇక్కడి ఆహార ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. ఈ విధానం ఇలానే కొనసాగితే దేశం ఆహారోత్పత్తిలో స్వాలంబన కోల్పోతుందని పేర్కొన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో మూడ్రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తరగతుల్లో నాగేశ్వర్ మాట్లాడారు. భారతదేశం లాంటి పెద్ద దేశం ఆహారంకోసం ఇతర దేశాలపై ఆధారపడే రోజు వస్తే ఈ దేశాన్ని ఎవరూ కాపాడలేరని అన్నారు. వ్యవసాయ రంగం స్వయంసమృద్ధి సాధించాలని, రైతులకు ఆదాయం వచ్చే విధానాలను అవలంభించాలన్నారు. దేశంలో 49 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని వ్యవసాయ సంక్షోభం వల్ల రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారని వాపోయారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. అనుబంధ రంగాలైన కోళ్ల పరిశ్రమలు, గొర్రెలు, బర్రెలు, పండ్ల పరిశ్రమలు అభివృద్ధి చెందాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో ఆహ్వానసంఘం అధ్యక్షుడు బుర్రివెంకట్రాంరెడ్డి, అఖిలభారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు జంగారెడ్డి, సాగర్, కోయిల్‌కొండ ఆయకట్టు అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి, జబ్బార్, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన పరిహారం ఇవ్వాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి
- నేడు జడ్చర్ల తహసిల్ ముందు ధర్నా



విలేకరులతో మాట్లాడుతున్న మల్లురవి

జడ్చర్ల: రాష్ట్రంలో నిర్మించే ప్రాజెక్ట్‌లకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, ప్రాజెక్ట్‌లలో ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలనేదే తమ డిమాండ్ అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లురవి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మించే ఉదండాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న పొలాలకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఆదివారం మండలంలోని వల్లూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదండాపూర్ పక్కనే ఉన్న పోలేపల్లి సెజ్‌లో ఎకరా స్థలాన్ని రూ.50లక్షలకు విక్రయిస్తున్నారని, ఉదండాపూర్‌లో రైతులతో ప్రభుత్వం ఎకరాకు రూ.5లక్షల 50వేల నుంచి రూ.6లక్షల 50వేలకు కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నిస్తే ప్రాజెక్ట్‌లకు, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అన్నట్లుగా గోబెల్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపువాసులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించతలపెట్టినట్లు మల్లురవి వెల్లడించారు. సమావేశంలో వల్లూరు సర్పంచ్ విజయలక్ష్మీ, నాయకులు బాలవర్ధన్‌గౌడ్, నిత్యానందం, రామాంజనేయులు, నరసింహయాదవ్ తదితరులున్నారు.